క్లుప్తంగా

రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభం

ముదిగొండ: మండలంలోని బాణాపురంలో రెండో విడత గొర్రెల పంపిణీ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పలువురికి గొర్రెలు పంపిణీ చేసి మాట్లాడారు. సర్పంచ్ ఆవుల రమతో పాటు నాయకులు మీగడ శ్రీనివాస్‌యాదవ్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, పోట్ల ప్రసాద్, చప్పిడి కృష్ణయ్య, నూక లింగస్వామి, బట్టు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం: మండలంలోని బంజరలో శుక్రవారం జనసేన పార్టీ గ్రామ కమిటీని ప్రకటించారు. ఈమేరకు మండల అధ్యక్షుడు మిర్యాల నాగేశ్వరరావు వివరాలు వెల్లడించారు. గ్రామ అధ్యక్షుడిగా బాణావత్ పవన్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా బుక్కా మనోహర్, ప్రధాన కార్యదర్శిగా జరపల శివకృష్ణ, కార్యదర్శిగా బాణావత్ మహేంద్ర, కోశాధికారిగా ధరావత్ వాసును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి నంద్రు నవీన్‌తో పాటు వేమా ఏడుకొండలు, పురం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం


మహీధర్‌రెడ్డిని అభినందిస్తున్న విద్యాలత, వెంకటరెడ్డి

మధిర: మధిర భరత్ విద్యానికేతన్‌లో చదువుకున్న విద్యార్థి ఐలూరి మహీధర్‌రెడ్డి ఐఐటీలో సీటు సాధించాడు. కర్ణాటకలోని ధార్వాడ్ ఐఐటీలో సీటు సాధించిన ఆయనను శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత, భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి సన్మానించారు.

సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలి

మధిర: మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో సీసీ రోడ్ల రోడ్ల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని కౌన్సిలర్ వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు కోరారు. ఈమేరకు సాయిబాబా గుడి వెనుకాల గుంతలమయమైన రోడ్లను టీడీపీ పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, నాయకుడు వేమూరి సునీల్‌కుమార్ తదితరులతో కలిసి శుక్రవారం ఆయన ఆయన పరిశీలించారు. గత ఆరేళ్లుగా రోడ్లు నిర్మించకపోగా, చైర్ పర్సన్, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. నాయకులు చెరుకూరి కృష్ణారావు, మేడా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను శిక్షించాలి..

సత్తుపల్లి: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు ప్రభావతి, ఝాన్సీ ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకృత్యాలకు కారకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు నవిత, రాజ్యలక్ష్మి, అనసూర్య, ప్రభావతి, ఝాన్సీ, నాగలక్ష్మి, పద్మ, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి


దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

చింతకాని: వర్షాల నేపథ్యాన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్‌లు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం డ్రై డే నిర్వహించగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ ఇళ్ల ఆవరణ, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమలను అరికట్టవచ్చని తెలిపారు. లేనట్లయితే దోమలు వృద్ధి చెంది వ్యాధులకు కారణమవుతాయని చెప్పారు. ఆతర్వాత నిల్వ నీటిని తొలగించడంతో పాటు దోమల నివారణ మందు పిచికారీ చేయించారు.

నీరు నిల్వ ఉండకుండా చూడాలి

ముదిగొండ: పొలాల్లో వర్షపునీరు నిల్వ ఉండకుండా రైతులు జాగ్రత్త వహించాలని ఏఓ ఎం రాధ సూచించారు. మండలంలోని వల్లభి, బాణాపురం, వల్లాపురం గ్రామాల్లో పత్తి, వరి నారుమడులను శుక్రవారం ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఆగిన వాన.. తగ్గని వరద

- కొనసాగుతున్న పోలీసుల పహారా
- ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- బాధితులకు పలువురి పరామర్శలు, ఆర్థిక సాయాలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

పంట పొలాలను పరిశీలించిన భట్టి ..


పెద్దమండవలో పొలాలను పరిశీలిస్తున్న భట్టి విక్రమార్క

ముదిగొండ/చింతకాని: మండలంలోని పెద్దమండవ సమీపాన మున్నేరు వరదతో మునిగిన, కోతకు గురైన పంటపొలాలను శుక్రవారం సాయంత్రం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. ఏటా ఇలాగే నష్టం జరుగుతోందని రైతులు వాపోయారు. ఆతర్వాత సువర్ణాపురం, వల్లాపురం, పెద్దమండవలో పర్యటించిన భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించడమే కాక ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని తెలిపారు. అలాగే, చింతకాని మండలం మత్కేపల్లి వద్ద మున్నేరును సీఎల్పీ నేత భట్టివిక్రమార్క పరిశీలించారు. మున్నేరు వరదతో పంటలకు ఎంత మేర జరిగిందో తెలుసుకున్నారు. డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌తో పాటు నాయకులు రాయల నాగేశ్వరరావు, కొమ్మినేని రమేష్‌బాబు, తాటికొండ రమేష్, పల్లపాటి కృష్ణ, పర్సగాని తిరుపతి, పెండ్యాల నాగేశ్వరరావు, కందిమళ్ల వీరబాబు, అంబటి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన గోపీ, బండెల నాగార్జున్, కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, మడుపల్లి భాస్కర్, పెంట్యాల అప్పారావు, కంచం కోటేశ్వరరావు, నర్సింశెట్టి శ్రీనివాసరావు, తిరుపతి రామకోటేశ్వరరావు, వలమల రామారావు, బండి ఉపేందర్ పాల్గొన్నారు.

ఎర్రబారిన పత్తిపొలాలు..


బోనకల్: వడలిపోయిన పత్తి చేను

బోనకల్: వారం రోజులుగా కురిసిన వర్షాలకు పత్తి పొలాల్లో నీరు నిలిచి వేళ్లు, కుళ్లడంలో ఎర్రబారి వడలిపోతున్నాయి.అలాగేకలుపు విపరీతంగా పెరిగిందని, కూలీల ఖర్చు అధికమవుతుందని రైతులు తెలిపారు. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.

బాధితులను పరామర్శ


నిర్వాసితులకు భోజన ప్యాకెట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్

వైరా: నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో వైరా మున్సిపాలిటీ పరిధి రాజీవ్‌నగర్, ఇందిరమ్మ కాలనీ వాసుల ఇండ్లు నీట మునగడంలో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈమేరకు బాలికల ఉన్నత పాఠశాలలో పునరావాసం పొందుతున్న వారితో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడి భోజనం సమకూర్చారు. వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తుమ్మల చిన్ని, జాన్ సైదులు, శ్రీకాంత్, రవీందర్ తదితరులు ఉన్నారు.

చెరువుల పరిశీలన..


చింతకాని: బస్వాపురం చెరువును పరిశీలిస్తున్న అధికారులు

చింతకాని: మండలంలోని పలు గ్రామాల్లో చెరువులను వైరా ఏసీపీ రెహమాన్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఇరిగేషన్ జేఈ సురేష్ శుక్రవారం పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి భారీగా వరద చేరి అలుగులు పడుతున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా ప్రమాదం ఎదురయ్యే అవకాశముంటే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం, సరుకుల పంపిణీ..


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: ఎడతెరిపి లేని వర్షాలతో మండలంలోని రామాగోవిందాపురానికి చెందిన తాడిపర్తి అచ్చమ్మ ఇల్లు కూలిపోయింది. దీంతో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రకటించిన రూ.5వేల ఆర్థిక సాయం, బియ్యం, నిత్యావసర సరుకులను నాయకులు శుక్రవారం అందజేశారు. సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, బేతి శ్రీనివాసరావుతోపాటు తోట రమేష్‌బాబు, గాయం రాంబాబు, రామిశెట్టి శివ, అడ్డాల బాబురావు, బేతి మహేష్ ఉన్నారు.

యానాదుల కాలనీలో పరిశీలన..


కాలనీలో పరిశీలిస్తున్న తహసీల్దార్, తదితరులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం గట్టు బజారులో ఉన్న యానాదుల కాలనీని తహసీల్దార్ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. వర్షాలకు ఇళ్లు తడిసి ప్రమాదకరంగా మారాయని తెలుసుకున్న ఆయన ఆర్ఐ నరేష్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు.కాలనీవాసులకు ఇబ్బంది ఎదురైతే సమాచారం ఇవ్వాలని సూచించారు. వైస్ ఎంపీపీ దాసరి వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.


వైరా రూరల్ : ముసలిమడుగు-కొత్తముసలిమడుగు మధ్య ధ్వంసమైన బీటీ రోడ్డు

బీటీ రోడ్డు ధ్వంసం..

వైరారూరల్: కొన్ని రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం శుక్రవారం తెరిపినిచ్చింది. అయితే వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి ఐదు అలుగులు పోసిన నేపథ్యాన వైరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో స్నానాల లక్ష్మీపురం-సిరిపురం నడుమ రాకపోకలు సాగలేదు. అలాగే, ముసలిమడుగు-కొత్త ముసలిలమడగు మధ్య ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డు ధ్వంసమైంది. ఇంకా పంట పొలాల్లో వర్షపు నీరు చేరింది.

పగిడేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి..


పగిడేరు వరద తీవ్రతను పరిశీలిస్తున్న నాయకులు

కొణిజర్ల: మండలంలోని తీగలబంజరలో పగిడేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ యర్రా బాబు డిమాండ్ చేశారు. తీగలబంజరలో పగిడేరు వరదను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఖమ్మం – కొత్తగూడెం ప్రధాన రహదారిపై వందలాది వాహనాలు తిరుగుతుండగా, పగిడేరుకు వరద వస్తే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. ఈమేరకు హైలెవల్ వంతెన నిర్మించడమే కాక అంజనాపురం – జన్నారం మధ్య బ్రిడ్జి ఎత్తు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడ్డుగొర్ల శ్రీను, రాచబంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వరద తీసుకొచ్చిన నష్టం..


కొణిజర్ల : తీగలబంజర వద్ద పగిడేరు ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్డు

కొణిజర్ల: కొణిజర్ల మండలం తీగలబంజర వద్ద పగిడేరు, అంజనాపురం వదద పెద్దేరు ఉధృతికి పలుచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. తీగలబంజర వద్ద పగిడేరు ఉధృతికి రోడ్డుపై గుంతలు పడడంతో ఖమ్మం – కొత్తగూడెం రోడ్డులో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అంజనాపురంలో ఐదు, రామచంద్రాపురంలో ఐదు ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినగా అధికారులు మరమ్మతుల్లో నిమగ్నమయ్యారు. ఇంకాకొణిజర్ల ప్రొద్దుటూరు రోడ్డులో కొణిజర్ల నుంచి బస్వాపురం వరకు, పెద్దగోపతి రోడ్డులో లింగగూడెం నుంచి బొట్లకుంట వరకు రోడ్డు భారీగా గుంతలు పడి ధ్వంసమైంది.

వ్యాధుల ముప్పు పొంచి ఉంది..


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

మధిర: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సూచించారు. మధిర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎం.లలిత అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని తెలిపారు. ఫ్రై డే – డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్ కృష్ణ, సీఐ వసంత కుమార్, ట్రెయినీ ఐపీఎస్ అవినాష్‌కుమార్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, మార్కెట్ చైర్మన్ బంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ, విద్యుత్ అధికారులు

మధిర: మధిరలో విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయ నిర్మాణం కోసం అవసరమైన స్థలాలను పరిశీలిస్తున్నారు. ఇక్కడ సబ్ డివిజన్ కార్యాలయం లేకపోవడంతో ఎన్నెస్పీ ఆవరణలోని రేకుల షెడ్లలో కొన్నేళ్లుగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ షెడ్డు కూడా శిథిలావస్థకు చేరగా వర్షం వచ్చినప్పుడల్లా కురుస్తోంది. దీంతో విద్యుత్ శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా నివేదిక పంపాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. దీంతో ప్రస్తుతం కొనసాగుతున్న కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్నెస్పీ ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణ మాట్లాడగా జేఏఓ రవి, ఏఈ నాగేశ్వరరావు, సిబ్బంది చెరుపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ సంఘం ఆధ్వర్యాన రాస్తారోకో

ముదిగొండ: మణిపూర్ ఘటనకు బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలనే డిమాండ్‌తో ముదిగొండ ప్రధాన సెంటర్‌లో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. మండల క్రిస్టియన్ సంఘం ఆధ్వర్యాన జరిగిన నిరసనలో దానియేలు, సామ్యేలు, నవీన్, దినకరన్, సుదాకర్, యోబు, ఉపేందర్, రక్షణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



కల్లూరు రూరల్: మండలంలోని ఎర్రబోయినపల్లికి చెందిన ఎలక్ట్రీషియన్ నల్లగట్ల దాసుకు ఎలక్ట్రీషియన్ యూనియన్ నాయకులు శుక్రవారం రూ.15వేల నగదు, 25కేజీల బియ్యం అందజేశారు. కొంతకాలంగా దాసు పక్షవాతంతో బాధపడుతూ ఇంటికే పరిమితం కావడంతో జిల్లా అధ్యక్షుడు బాలరాజు నగదు, బియ్యం అందజేసి అండగా నిలుస్తామని తెలిపారు. నాయకులు జయరాజు, సూరి, హరి, రవి, నర్సింహాచారి, డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క డెంగీ కేసు నమోదు కావొద్దు..


మాట్లాడుతున్న ఎంపీపీ మాలోత్ శకుంతల

కారేపల్లి: ఎక్కడ డెంగీ కేసు నమోదైనా ఆ గ్రామపంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసే వరకు పట్టుబడతామని ఎంపీపీ మాలోత్ శకుంతల తెలిపారు. కారేపల్లి మండల పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగగా ఆమె మాట్లాడారు. గ్రామకార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, వీరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉసిరికాయలపల్లి సర్పంచ్ బన్సీలాల్ తదితరులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో వ్యయంతో వైకుంఠధామాలు నిర్మిస్తే దహన సంస్కారాలు జరగకపోగా, నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించకపోవటంతో నిరుపయోగంగా మారాయని తెలిపారు. ఇదే అదునుగా పలువురు వైకుంఠ ధామాలను డంపింగ్ యార్డులుగా, మద్యం సేవించేందుకు అడ్డాగా మార్చుకుంటున్నారని చెప్పారు. కాగా, ఈసమావేశానికి 41 మంది సర్పంచ్‌లకు గాను ఆరుగురే హాజరుకావటం గమనార్హం. జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, ఎంపీడీఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు దయామణి, రావూరి శ్రీనివాసరావు, చెరుకూరి శ్రీనివాసరావు, డాక్టర్ సురేష్, పెద్దబోయిన ఉమాశంకర్, పాండ్యానాయక్, జడల వసంత, సోని, కిషోర్, అజ్మీర నరేష్, కుర్సం సత్యనారాయణ, మొగిలి ఆదినారాయణ, గుగులోతు సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం కార్మికుల ఆందోళన


నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రి పారిశుద్ధ్య కార్మికులు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో శుక్రవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎ.శరత్ వీరికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆస్పత్రిలో 22 మంది సిబ్బందితో వెట్టిచాకిరీ చేయించుకుంటుండగా, వేతనాలు సరిగ్గా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, కుమారి, రవి, శ్రీనివాసరావు, పుచ్చా వెంకటమ్మ, యశోద, పద్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్త

ఏన్కూరు: వర్షాకాలం నేపథ్యాన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయుర్వేద వైద్యాధికారి జి.శంకర్ సూచించారు. మండలంలోని రేపల్లెవాడులో శుక్రవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించగా ఆయన పలువురికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి మాట్లాడారు. సర్పంచ్ బి.విజయ, పంచాయతీ కార్యదర్శి పి.కుష, ఫార్మసిస్ట్ ఎస్.అరుణ, ఎస్ఎన్ఓ జి.శైలజ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి


లబ్ధిదారులతో మాట్లాడుతున్న దయానంద్

సత్తుపల్లిటౌన్: డబుల్ బెడ్‌రూం వాసుల సమస్యలను వారంలోగా పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. సత్తుపల్లి శివారులోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, తాగునీరు, డ్రెయినేజీ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నందున అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, ఎండి కమల్‌పాషా, అలవాల కరుణాకర్, రఫీ, చెన్నారావు, సందీప్, బత్తుల భరత్, ప్రసాద్ ఉన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

ఏన్కూరు: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ తెలిపారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసి మాట్లాడారు. నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, భూక్యా లాలు, బానోతు సురేష్‌నాయక్, మేడ ధర్మారావు, భూక్యా చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి


మాట్లాడుతున్న పొన్నం వెంకటేశ్వరరావు

ముదిగొండ: ముదిగొండ భూపోరాటంలో అసువులు బాసిన వారి ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అధ్యక్షతన భూపోరాట అమరుల 16వ వర్ధంతి సభ ఏర్పాటుచేయగా ఆయన మాట్లాడారు. నిరుపేద వ్యవసాయ కూలీలు ఇంటి స్థలాల కోసం కోసం దిగితే ఏడుగురిని పోలీసులు పొట్టన పెట్టుకన్నారని తెలిపారు. నాయకులు బండి రమేష్, బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, కందుల భాస్కర్‌రావు, మంకెన దామోదర్, మెట్టెల సతీష్, బట్టు రాజు, కట్టకూరి ఉపేందర్, సురేష్, రవి, ఇరుకు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముదిగొండ మృతులకు నివాళి

వైరా: ముదిగొండ భూపోరాటంలో మృతి చెందిన వారికి వైరాలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం నివాళులర్పించారు. సీపీఎం నాయకుడు బొంతు రాంబాబు మాట్లాడగా నాయకులు తోట నాగేశ్వరరావు, రామకృష్ణ, వడ్లమూడి మధు, నూకల వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, అజయ్ పాల్గొన్నారు.

20 మందికి ఆపరేషన్, ఇద్దరికి మిషన్లు


ఆర్థికసాయం అందజేస్తున్న మురళీకృష్ణ దంపతులు

వైరా: వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని నిరుపేదలకు సాయం అందజేశారు. ఈమేరకు 20 మంది వృద్ధులకు కంటి ఆపరేషన్లు చేయించగా ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడంతో పాటు వల్లాపురంలో నిరుపేదల ఇంటి పైకప్పు కోసం పట్టాలు, పలువురికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ – డాక్టర్ చంద్రకళ దంపతులతో పాటు నంబూరి మధు, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, ఉంద్రు వరలక్ష్మి, లగడపాటి ప్రభాకర్, శ్రీకాంత్, కిషన్‌రాయ్, రామకృష్ణ, శ్రీను, శివ, నాగేశ్వరరావు, శ్రీను, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదానం

తల్లాడ: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కాపా మురళీకృష్ణ జన్మదినం సందర్భంగా సమ్మెలో పాల్గొంటున్న గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదానం ఏర్పాటుచేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డితోపాటు కర్నాటి లక్ష్మారెడ్డి, పులబాల వెంకటేశ్వర్‌రావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, టి.మురళి, నర్సింహారావు, హరి, డి.కృష్ణ, కృష్ణారెడ్డి, లాజర్, రామకృష్ణ, ఎల్లారావు, విజయ, పిచ్చమ్మ, శివ, కృష్ణ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ వితరణ

కల్లూరు: లయన్స్‌క్లబ్ కల్లూరు శాఖ ఆధ్వర్యాన శుక్రవారం నిరుపేద మహిళ ఆదూరి అరుణకు కుట్టు మిషన్ అందజేశారు. పీఎంజేఎఫ్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మిషన్ అందజేయగా, చలువాది నగేష్, రాయల సత్యనారాయణ, లంకా అప్పలనాయుడు, గుర్రం శ్రీను, రాయల నాగేశ్వరరావు, దారా అనిల్, కె.నర్సింహారావు పాల్గొన్నారు.

పీరీల ఊరేగింపు..

మొహర్రం సందర్భంగా పీరీల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి పీరీల చావడి వద్ద హోమగుండం చుట్టూ తిరిగారు.

–సాక్షి నెట్‌వర్క్


తల్లాడ: పీరీల ఊరేగింపులో ముస్లింలు


బోనకల్‌లో..


కారేపల్లిలో..